AP POSTAL H/RMY/101/2018-20
తెలుగు దినపత్రిక

కోస్తా ఎన్‌కౌంటర్

సంపుటి : 3 సంచిక : 213 | మంగళవారం, జనవరి 8, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com | Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-
Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam

విచిత్రం..

ముక్కోణపు రాజకీయం

యుద్ధంలో..ఒకరే ప్రత్యర్థిగా ఉంటారు. కానీ ఏపి రాజకీయ యుద్ధంలో..ఎవరు ఎవరికి ప్రత్యర్థులో అర్థం కాని వాతావరణం కనిపిస్తోంది. టిడిపి, ప్రధాన ప్రతిపక్షం వైసిపిల మధ్యే హోరాహోరీ పోరు అనుకుంటున్నప్పటికీ, జనసేనాని పవన్ కళ్యాణ్ ఈ లెక్కలను సవరిస్తున్నారు. మరోవైపు పొత్తుల తంత్రం తెరమీదకు వచ్చి అన్ని పార్టీలతోపాటు ప్రజలను గందరగోళానికి, అయోమయానికి గురి చేస్తోంది. ఏపి రాజకీయ ముఖచిత్రంపై కోస్తా ఎన్‌కౌంటర్ ప్రత్యేక కథనం.





- వ్యూహాలు.. ప్రతివ్యూహాలతో మారుతున్న లెక్కలు
- పొత్తులు కత్తులపై అర్థం కాని ప్రచారాలు
- సోదిలో లేని బిజేపి టార్గెట్‌గా టిడిపి దాడి
- అవినీతి, అక్రమాలే లక్ష్యంగా బిజేపి ఎదురుదాడి
- ముగ్గురు మోదీల పేరుతో జగన్,పవన్‌లపై చంద్రన్న గురి
- వేగంగా మారుతున్న ఏపి రాజకీయ సమీకరణాలు

కోస్తా ఎన్‌కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కొత్త ఏడాదిలో సరికొత్తగా రూపు దాలుస్తున్నాయి. సమీకరణాలు వేగంగా మారుతూ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నాయి. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బిజేపితో పొత్తుతో పవన్ కళ్యాణ్ మద్దతుతో విజయం సాధిస్తే.. తారాస్థాయికి చేరిన అంచనాలను అందుకోలేక వైసిపి ప్రతిపక్షానికి పరిమితమైంది. నాలుగేళ్ళ తర్వాత లెక్కలు తారుమారయ్యాయి. టిడిపికి బిజేపి దూరం కాగా.. జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రత్యేక బాట పట్టారు. మరోవైపు 2019లోవిజయమే లక్ష్యంగా 2017 నవంబర్‌లో వైసిపి అధ్యక్షుడు జగన్ పాదయాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర ఇప్పటికే 12 జిల్లాల్లో ముగిసి శ్రీకాకుళంలో కొనసాగుతోంది. త్వరలోనే జగన్ ప్రజా సంకల్ప యాత్ర ముగియనుంది.తెలుగుదేశం పార్టీని లక్ష్యంగా చేసుకుని జగన్‌సాగిస్తున్న పాదయాత్ర ముగిసిన తర్వాత రాజకీయ వ్యూహాలకు వైసిపి పదును పెట్టనుంది. ఇవన్నీ ఒకెత్తయితే..రాష్ట్రంలో జనసేన రాకతో ముక్కోణపు పోటీ తప్పదన్న సంకేతాలు రాజకీయాలను రోజురోజుకు కొత్త మలుపులు తిప్పుతున్నాయి. అధికార టిడిపిపై ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతను ఓటు రూపంలో తమవైపు తిప్పుకునేందుకు వైసిపి,జనసేన పోటీపడుతున్నాయి. జాతీయ పార్టీలైన బిజేపి, కాంగ్రెస్‌ల పరిస్థితి ఏపిలో తిరోగమన దిశలో పయనిస్తోంది. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించడం ద్వారా భారీ మూల్యం చెల్లించిన కాంగ్రెస్ 2019 ఎన్నికల్లోను అదే ఫలితాన్ని చవి చూడనుంది. ఇక ఏపికి ప్రత్యేక హోదా సహా అనేక హామీలు గుప్పించిన బిజేపి ఆ తర్వాత హోదాకు ఘోరీ కట్టి - మిగతా 2లో..



దశాబ్దాల కల నెరవేరింది


ఆసీస్ గడ్డపై కోహ్లీ సేన చారిత్రక సిరీస్ విజయం

సిడ్నీ : టీమిండియా దశాబ్దాల కల నెరవేరింది. ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి సిరీస్ గెలిచి సగర్వంగా నిలిచింది. 4 టెస్టుల సిరీస్‌ను 2-1 తేడాతో భారత్ కైవసం చేసుకోవడంతో 72 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. ఆసీస్ గడ్డపై ఇన్నేళ్ల తర్వాత తొలి టెస్టు సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కోహ్లీ సేన ముద్దాడి విదేశీగడ్డపై సత్తా చాటింది. గతంలో 1980-81, 1985-86, 2003-04 పర్యటనల్లో భారత్ సిరీస్‌ను డ్రా చేసుకుంది. ఇప్పటి వరకు ఆస్ట్రేలియా గడ్డపై ఆడిన 47 టెస్టుల్లో భారత్‌కు 7 విజయాలు దక్కాయి.

3-1తో ముగించాలనుకున్నా..

వరుణుడు అంతరాయం కలిగించడంతో ఆఖరి రోజు ఆట రద్దై చివరి టెస్టు డ్రాగా ముగిసింది. దీంతో సిరీస్‌ను 3-1తో ముగించాలన్న భారత ఆశలు మాత్రం నెరవేరలేదు. మూడో టెస్టు గెలుపుతోనే భారత్‌కు - మిగతా 2లో..

'ప్రశ్నించడమే నేను చేసిన పాపమా?'



కోస్తాఎన్‌కౌంటర్, నిడదవోలు/తణుకు : విభజన చట్టంలోని హామీలను అమలు చేయమని ప్రశ్నించడమే తాను చేసిన పాపం అన్నట్లుగా ప్రధాని మోదీ తనపై విమర్శలు చేస్తున్నారని ఏపీ సీఎం చంద్ర బాబు అన్నారు. మోదీ, కేసీఆర్, జగన్ కలిసి రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తన కుటుంబంపై మోదీ చేసిన వ్యక్తిగత విమర్శలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. రూ.200 కోట్లతో నిడదవోలులో నిర్మించనున్న వంతెనకు చంద్ర బాబు శంకుస్థాపన చేశారు. పట్టణంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

నమ్మకద్రోహం వల్లే ఎన్డీయే నుంచి బయటకు..

ప్రధాని మోదీ మట్టి, నీళ్లు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, రాష్ట్రం అభివృద్ధి చెందకుండా అణచివేతకు యత్నిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. విభజన హామీలు అమలు చేయకపోవడంతో పాటు ప్రత్యేక హోదా ఇవ్వకుండా నమ్మకద్రోహం చేయడం వల్లే ఎన్డీయే నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. విభజన హామీలను అమలు చేయాలని పోరాటం చేస్తుంటే ఐటీ, సీబీఐ దాడులు అంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాదీ అధినేత అఖిలేష్ యాదవ్‌పై కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. వైకాపా అధ్యక్షుడు జగన్‌పై జరిగిన కోడికత్తి దాడి కేసులో కేంద్రం కావాలనే కలుగ జేసుకుంటోందని విమర్శించారు. ఈ ఏడాది మే నాటికి పోలవరం పూర్తి చేసి జూన్ కల్లా గ్రావిటీతో నీళ్లు అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక అవార్డులు సొంతం చేసుకుంటున్నా.. కేంద్రం మాత్రం నిధులు విడుదల చేయడం లేదని చంద్రబాబు ఆరోపించారు.

చంద్రబాబు, జగన్‌లకు ప్రత్యామ్నాయం మేమే

ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ కె ఏ పాల్



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం

వచ్చే ఎన్నికలు తెలుగుదేశం పార్టీ పగటి కల కాగలదని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ అన్నారు. అవినీతి నిర్మూలనకు, అందరి అభివృద్ధికి బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు ప్రజాశాంతి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ హిప్పో కమలాకర్, అద్దంకి దయాకర్ తదితరులతో కల్సి సోమవారం మధ్యాహ్నం ఆయన హోటల్ ఆనంద్ రీజెన్సీలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గడిచిన ఎన్నికల్లో తెలుగుదేశం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కొత్తగా హామీలు ఇస్తే ప్రజలు ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా, రాష్ట్రంలో చంద్ర బాబుకి, ప్రతిపక్షంగా విఫలమైన జగన్‌కు వ్యతిరేకంగా ప్రజాశాంతి పార్టీ పనిచేస్తుందన్నారు. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని ఆయన ప్రకటించారు. కల్సి వచ్చే పార్టీలను కలుపుకుని వెళ్తామని ఆయన చెప్పారు. జనసేనలో కలుస్తారా అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ, అటునుంచి సంకేతాలు వస్తే ఆలోచిస్తామన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్‌ని - మిగతా 2లో..



గ్రీవెన్స్ రద్దవ్వడంతో.. ఇబ్బందిపడ్డ అర్జీదారులు

కోస్తాఎన్‌కౌంటర్, కాకినాడ సిటీ : ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో జరిగితే గ్రీవెన్స్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చి కలెక్టర్ తమ బాధలను విన్నంచుకుంటూఉంటారు. సోమవారం కూడా అదేవిధంగా అనేక మంది తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువద్దామని వచ్చిన వారికి ఆశాభంగమైంది. ఫిర్యాదు చేద్దామని వచ్చిన వారికి గ్రీవెన్స్ రద్దయిందని అక్కడున్న సిబ్బంది చెప్పడంతో అవాక్కయ్యారు.


రాజేశ్వరి


శాంభవి

దీంతో ఎంతో కష్టపడి ఇక్కడికి వచ్చిన వారికి ఈమాటలు ఊసురుమనిపించాయి. ఇలా రద్దయిన విషయంల తెలియని చాలా మంది ప్రజలు తమ సమస్యల అనర్జీలతో కలెక్టరేట్ చేరకున్నారు. ఇందులో కొంత మంది జిల్లా చివారి గ్రామాల నుంచి వచ్చిన వారిలో ఉన్నారు. వారంతా ఏమిచేయాలో దిక్కుతోచక ఎవరైనా అధికారులు వస్తే తమ ఫిర్యాదులు ఇచ్చి వెళాదామన్నా కనీసం వారిని పట్టించుకునేవారు లేకుండా పోయింది. రద్దయిన విషయం తమకు - మిగతా 2లో..

సిద్ధాపురం గ్రామాన్ని ఆదర్శంగా

తీర్చి దిద్దుతా

ఉండి ఎమ్మెల్యే శివరామరాజు

కోస్తా ఎన్ కౌంటర్ ఆకివీడు :

6 విడత జన్మభూమి మావూరు కార్య క్రమంలో భాగంగా ఉండి నియోజక వర్గ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివ రామ రాజు ఆకివీడు మండలం సిద్దాపురం గ్రామంలో జరిగిన సభలో పాల్గొన్నారు. సిద్దాపురం గ్రామంలో సుమారు 5 కోట్లతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని, కొన్ని పూర్తి కావలసి ఉంది అని అన్నారు. సీసీ రోడ్లు, గ్రామ సమైక్య భవనం, డ్వాక్రా అంగన్వాడీ భవనం, వేటర్నిటీ ఆసుపత్రి, అండర్ గ్రౌండ్ డ్రైన్, వంటి సదుపాయాలు కల్పించడం - మిగతా 2లో..

ప్రజలకు అంకితం.. ఎన్టీఆర్ వారధి

ఆర్థిక శాఖ మంత్రి యనమల చేతులు మీదుగా ప్రారంభానికి శ్రీకారం

కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం :

ఏన్నోఏళ్ళ నుండి రాక పోకలకు అంతరాయం కలుగుతూ వుండే సర్పవరం ఎన్టీఆర్ వారధి నిర్మించి ప్రజలకు అంకితం ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కాకినాడ రూరల్ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్య నారాయణమూర్తి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం సర్పవరం గ్రామం లో భావన్నారాయణ స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ వంతెన పనులను పరిశీలించారు. అక్కడే నూతనంగా ఏర్పాటుచేసిన - మిగతా 2లో..



కమలానికి ఆకుల

గుడ్‌బై?

- మీడియా ఛానళ్ళలో స్క్రోలింగ్‌లు
- అమిత్‌షాకు లేఖ ఇచ్చినట్లు పుకార్లు
- రాజీనామా చేయలేదని ఎమ్మెల్యే ఆకుల ప్రకటన
- మారేడిమిల్లి రబ్బరు రైతుల సమస్యలపై ఢిల్లీ వచ్చానంటూ వివరణ
- బిజెపి శ్రేణుల్లో మిశ్రమ స్పందన



కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి

రాజమహేంద్రవరం సిటీ బిజేపి ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రచారం సాగుతోంది. సోమవారం - మిగతా 2లో..

సామర్లకోట ట్రాఫిక్ ఎస్‌ఐగా సుమంత్



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : సామర్లకోట ట్రాఫిక్ ఎస్‌ఐగా సోమవారం వి.సుమంత్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ విషయంలో ఎటువంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ ని క్రమబద్ధీకరిస్తామని ఆయన అన్నారు. అలాగే వ్యాపారస్తులు, ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకున్న సినీ నటుడు సుమన్




కోస్తాఎన్‌కౌంటర్, ఆత్రేయపురం : రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాల సరసన చేరి కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి భూదేవి శ్రీ దేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ని ఆదివారం సినీ నటుడు సుమన్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, వేద పండితులు, అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్చారణల నడుమ స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం గావించి ఆయన మాట్లాడుతూ అన్నమయ్య సినిమాలో వేంకటేశ్వర స్వామిగా నటించడం తన పూర్వ జన్మ సుకృతమని, వాడపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జన్మజన్మల పుణ్య ఫలమని ఆనందం వ్యక్తపరిచారు. అనంతరం ఈఓ, ఆలయ అర్చకులు స్వామి విశిష్టతను వివరించి, స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు. సుమన్‌తో పాటు కుడిపూడి గోపాలకృష్ణ(గోపి) ఉన్నారు.

వెంకన్న అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

కోస్తాఎన్‌కౌంటర్, ఆత్రేయపురం : కలియుగ ప్రత్యక్షదైవం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన ట్రస్ట్‌కు విరాళాలు వెల్లువ కొనసాగుతుంది. స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు భోజన వసతి కల్పించాలనే సత్సంకల్పంతో ప్రారంభించిన వెంకన్న అన్నదాన ట్రస్ట్‌కు రాజమహేంద్రవరం వాస్తవ్యులు కె.వి.ఎన్. నరసింహరాజు, శ్రీమతి సుందర సీతారామరాజులు రూ.15 వేలు ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, కమిటీ సభ్యులకు అందజేసారు. దాతకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు స్వామి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందించారు.

మిని గోకులం పశువుల శాల ప్రారంభం



కోస్తాఎన్‌కౌంటర్, ఆత్రేయపురం : మండల పరిధి వద్దిపర్రు, పులిదిండి గ్రామాల్లో మినీ గోకులం పశువుల శాలలను ఎమ్‌పిపి వాకలపూడి వెంకట కృష్ణారావు, ఏఎంసి చైర్మన్ వేగేశ్న చంద్రరాజులు, ఎమ్‌పిడిఓ రూస్సీ(?), తహశీల్దారు రామ్‌జీలు, మండల స్టాక్ ఆఫీసర్ డా॥ పి. నాగమణి పాల్గొని ప్రారంభించారు. పశువైద్యాధికారి ముఖేష్ ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువులకు వచ్చే అనారోగ్య సమస్యలపై తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఏ రకమైన పశువులను పెంచితే అధిక పాల దిగుబడి వస్తుందో వివరించారు. మినీ పశువుల శాలలో 6 పశువులు గల యూనిట్‌ను ఒక లక్షా ఎనభైవేల రూపాయలు కాగా దీనిపై 90% సబ్సిడీతో అందించారు. ప్రభుత్వ పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాలసధనం బాలికలకు మందులు పంపిణీ



కోస్తాఎన్‌కౌంటర్, రాజ మహేంద్రవరం : ది పీఎంపీ అసో సియేషన్ రాజ మహేంద్రవరం ఆధ్వర్యంలో స్థానిక దానవాయిపేట బాలసధనం బాలి కల వసతి గృహంలో బాలికలకు హిమోగ్లోబిన్, గ్రూపు రక్త పరీక్షలు చేయించి రాజమహేంద్రవరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎమ్.వి.ఆర్.మూర్తి చేతులమీదుగా ఐరన్ సిరప్స్,కాల్షియం సిరప్స్ మరియు చలికి మఫ్లర్లు అందచేసారు.ఈ సందర్భంగా డాక్టర్ మూర్తి మాట్లాడుతూ బాలికలకు రక్త శాతం చాలా తక్కువగా ఉందని దాతల సహకారంతో మందులే కాకుండా మంచి పౌష్టికాహారం అందించాలని కోరారు.మండల అధ్యక్షుడు రహమాన్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి తోరాటి ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి బళ్ళా శ్రీనివాసరావు, గౌరవసలహాదారులు పి.దేవానంద్, మండల కార్యదర్శి మట్టా రమేష్, కె.వి.ఎస్.ఎన్.రెడ్డి, సుంకర శ్రీనివాస్, ఎ.సురేష్ బాబు, సరోజిని, రాజ్యలక్ష్మి, శైలజ,అరవిందం, ఎమ్.ఎస్.ప్రకాష్ కె.సత్యం, భానుప్రకాష్, బాలసధనం అధికారిణి రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం పంచాయితీ వద్ద 5కె రన్

కోస్తాఎన్‌కౌంటర్, రావులపాలెం : సమాజంలో ప్రతి వ్యక్తి మానసి కోల్లాసాన్ని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలంటే ఇటువంటి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ అన్నారు. ఆదివారం స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద కార్యదర్శి ఎల్. దుర్గా ప్రసాద్ అధ్యక్షతన 6వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5కె రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై సిహెచ్ విద్యాసాగర్, తహశీల్దారు బి. వేంకటేశ్వరరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ డిఎల్ ఆర్ ప్రసాద్, ఎమ్‌ఈఓ భమిడిపాటి సాయిరామమ్, మాజీ ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డిలు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ముందుగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్ జెండా ఊపి 5కె రన్ ప్రారంభించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మనిషి ఆహార అలవాట్లకు అనుగుణంగా క్రీడల్లో పాల్గొనాలని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. అధికారులు, నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొన్న ఈ 5కె రన్‌లో ఈతకోట హైస్కూలుకు చెందిన మామిడిపల్లి వెంకటలక్ష్మి ప్రధమ స్థానంలో నిలవగా 2వేలు, స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని రమ్య ద్వితీయ స్థానంలో నిలవగా 15 వందలు, సిహెచ్ చంద్ర మౌళిక తృతీయ స్థానంలో నిలవగా వెయ్యిరూపాయలు, కె. సమీర కన్సొలేషన్ బహుమతిగా అందజేసారు. అలాగే 20 సం॥ల పురుషుల విభాగంలో డాన్‌బోస్కోకు చెందిన రాజు ప్రధమస్థానంలో నిలవగా, ఊబలంక జిల్లా పరిషత్ హైస్కూలు సాయిబాబా ద్వితీయ స్థానం, రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాల సాయిబాబు తృతీయ, ఈతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏసురాజు కన్సొలేషన్ బహుమతులు అందుకున్నారు. అలాగే 40 సం॥ల పురుషుల విభాగంలో ప్రధమ బహుమతి పాలపర్తి కృష్ణ, ఎస్. కృష్ణ కొమరాజులంక ద్వితీయ బహుమతి, కె.వి.వి.ఎస్.ఎన్. రెడ్డి తృతీయ బహుమతులు అందుకున్నారు. వాకర్స్ విభాగంలో కాకుమళ్ళ తాతారావు ప్రధమ, కూర్మయ్య ద్వితీయ, ప్రసాద్ తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరిని షీల్డ్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోట సోమేశ్వరరావు, మండల ప్రతిపక్షనేత కుడుపూడి శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

విచిత్రం.. ముక్కోణపు రాజకీయం

టిడిపితో విడిపోవడంతో తన గొయ్యి తనే తీసుకుంది. ప్రజల్లో బిజేపిపై ప్రత్యేకహోదా వ్యతిరేకత తీవ్ర స్థాయిలో పెరుగుతోంది. ఏదిఏమైనప్పటికీ 2019 ఎన్నికలు ప్రధానంగా టిడిపి, వైసిపిల మధ్యే సాగుతాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు. పార్టీ స్థాపించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు సాగిస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా బూత్ లెవల్ స్థాయి నుంచి జనసేనను బలోపేతం చేసేందుకు సీనియర్ నాయకుల సహకారంతో ముందుకు సాగుతున్నారు. ఈ విధంగా ఏపిలో వైసిపి, జనసేనలకు ప్రధాన ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ మాత్రమే.

విచిత్ర విన్యాసాలు

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని బిజెపి ఎదురుదాడి ప్రారంభించింది. ముఖ్యంగా నాలుగున్నరేళ్ళ చంద్రబాబు పాలనలో భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని బిజెపి నేతలు రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మి నారాయణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పురందేశ్వరి తదితరులు విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. టిడిపి పూర్తిగా బిజేపిని ఏకాకిని చేసేందుకు చంద్రబాబు నేతృత్వంలో పక్కా వ్యూహాలను అమలు చేస్తోంది. ఇటీవల కాకినాడ వచ్చిన సిఎం చంద్రబాబుకు చేదు అనుభవం ఎదురైంది. బిజేపి నాయకులు చంద్ర బాబు కాన్వాయ్‌ను అడ్డుకోవడం, నినాదాలు చేయడం తీవ్ర సంచలనం రేపింది. ఆ సమయంలో బిజేపి మహిళా నాయకురాళ్ళతో సిఎం చంద్రబాబు వాగ్వివాదం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఏ మాత్రం ప్రభావం చూపలేని బిజేపిని టిడిపి లక్ష్యంగా చేసుకోవడం విచిత్రంగా కనిపిస్తోంది. ఒకప్పటి కాదు టిడిపిలోని నాయకులను సైతం చంద్రబాబు వైఖరి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కనీసం ఏపిలో ఒక్క సీటు గెలవని బిజేపిపై చంద్రబాబు అంటికో(?) దాడులకు దిగడం అర్థం కాని పజిల్‌లా మారింది. అటు తెలంగాణాలో కేసిఆర్‌ను రాష్ట్రంలో జగన్, పవన్‌లను ఇలా టిడిపికి ఎదురువచ్చే ప్రతి ఒక్కరిని బిజెపి స్నేహి తులుగా చెబుతూ మాటల యుద్ధం చేస్తున్నారు. టిడిపి వ్యతిరేకంగా వ్యవహరించే వారిని తన అనుకూల మీడియాతో మోదీ బృందంగా చిత్రీకరించడం ఏపి ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. మరోవైపు పవన్ కళ్యాణ్‌తో మరోసారి పొత్తుకు చంద్రబాబు తెరవెనుక మంత్రాంగాలు సాగిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి ఎవరు ఎవరితో కలుస్తారో వేచి చూడాలి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తనకు కేంద్ర ప్రభుత్వ మద్దతు తప్పనిసరని తెలుసు కనుకే బిజేపితో పొత్తు చెడగానే కాంగ్రెస్ చేతులు పట్టుకున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. బలమైన పార్టీగా రాష్ట్రంలో ఉన్న టిడిపి ఎవరి మద్దతుగానీ, పొత్తుగానీ లేకుండా పోటీ చేయలేని దుస్థితిలో ఉండడం చరిత్రలో కొనసాగుతున్న పర్వమే. 2014 ఎన్నికలలో బిజేపి, జనసేన మద్దతుతో మంచి వెలుగు సంపాదించుకున్న బాబుకు 2019 ఎన్నికలలో కర్ణుడి శాపాల మాదిరిగా తయారైంది. ఎన్నికలు సమీపించే కొద్దీ తెలుగుదేశం పార్టీ, చంద్రబాబుపై విపరీతంగా వత్తిడి పెరుగుతోంది.

ఫలితం సాధించేనా?

ఏపిలో రానున్న రెండు నెలల కాలంలో భారీ మార్పులు రాజకీయాల్లో రానున్నాయి. ముఖ్యంగా ఏపార్టీలో నాయకులు ఏపార్టీలోకి జంప్ జిలానీలవుతారో అర్థం కాని అయోమయ పరిస్థితి ప్రధాన పార్టీలను వెంటాడుతోంది. ముఖ్యంగా పైకి గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ తెలుగు దేశాన్ని ఓటమి భయం వెంటాడుతోంది. ఆపార్టీలోని చాలా మంది నాయకులు పక్క చూపులు చూస్తున్నారు. వీరికి జనసేన ప్రత్యామ్న యంగా కనిపిస్తోంది. ఇక ఏపిలో వీక్ పాయింట్‌గా మారిన బిజేపి నుంచి వలసలు షురూ కానున్నాయి. తాజాగా రాజమండ్రి బిజేపి ఎమ్మె ల్యే ఆకుల సత్యనారాయణ ఆపార్టీకి రాజీనామా సమర్పించినట్లు తెలు స్తోంది. ఈ మేరకు బిజేపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు లేఖ రాసి నట్లు బిజేపి వర్గాల్లో చర్చ సాగుతోంది. ఆకుల సత్యనారాయణ త్వరలో జనసేన తీర్థం పుచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే చాలా మంది నాయకులు ఈ రెండు మూడు నెలల్లో పార్టీలు మారిపోయే అవ కాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. జనసేన 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నాయకులు చెబుతున్న ప్పటికీ ఎంతవరకు ఫలితం దక్కుతుందో అర్థం కాని పరిస్థితులున్నాయి. అయితే ప్రధానంగా తూర్పు, పశ్చిమగోదావరి,కృష్ణా, ప్రకాశం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో జనసేన ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సారి లక్ష్యాన్ని చేధించాలని కసిగా సొంతంగా జగన్ కూడా రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామంటూ పైకి చెబుతున్నా.. అంత ర్గతంగా జనసేనతో పొత్తుపై చర్చలు కూడా సాగించినట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎన్నికల్లో మాత్రం టిడిపి, వైసిపిల మధ్యే హోరాహోరీ పోరు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఫిబ్రవరి తర్వాత ఎన్నికలకు నోటిఫికేషన్లు విడుదలవుతాయని రాజకీయ వర్గాల్లో ఇప్పటికే చర్చ మొదలైంది. ఎలక్షన్ కమిషన్ ఈ మేరకు రంగం సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి 2019 వికారి నామ సంవత్సరం ఏ పార్టీకి అందలాన్ని అందిస్తుందో వేచి చూడాలి.

కమలానికి ఆకుల గుడ్‌బై?

ఉదయం నుంచి పలు మీడియా ఛానళ్ళతోపాటు స్థానిక జర్నలిస్టులు, సోషల్ మీడియాలోను ఈ రాజనీమా విషయం హాట్‌టాపిక్‌గా మారింది. గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే ఆకుల పార్టీ మారతారన్న ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఈ రాజీనామా అంశం ప్రాధాన్యత సంతరించు కుంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఆకుల అధికారికంగా ప్రకటించక పోయినప్పటికీ మీడియా, సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం బిజెపి శ్రేణుల్లో మిశ్రమ స్పందన కలిగించింది. 2014లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అనూహ్యంగా తెరపైకి వచ్చిన ఆకుల సత్యనారాయణ నాట కీయ పరిణామాల మధ్య ఎమ్మెల్యేగా గెలిచారు. రాష్ట్రంలో బిజెపికి ప్రతి కూల పవనాలు వీస్తుండడం.. ప్రత్యేక హోదా సహా విభజన హామీలు నెరవేర్చడంలో కేంద్రంలోని మోదీ సర్కార్ ఏపిని అన్ని విధాలుగా వం చించిందన్న ప్రచారం విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళిన నేపథ్యంలో ఆపార్టీ నుంచి ఎమ్మెల్యే ఆకుల బయటకు వస్తారన్న వాదన వినిపించింది. దీనిలో భాగంగానే జనసేనలో చేరతారని..రాజమండ్రి ఎంపి అభ్యర్థిగా బరిలోకి దిగుతారని ప్రచారం సాగుతోంది. అంతేకాకుండా జనసేనలో ఇప్పటికే కొనసాగుతున్న ఆయన సతీమణి పద్మావతి కూడా రాజానగరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే ఆకుల రాజీనామా అంశం హైడ్రామాగా మారింది. దీనిపై ఎమ్మెల్యే ఆకుల వివరణ కూడా ఇవ్వడం గమనార్హం. మారేడు మిల్లి రబ్బరు రైతుల సమస్యలపై మాట్లాడేందుకు ఢిల్లీ వచ్చానని..ఆ రైతులకు న్యాయం చేసేందుకు సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళి తనవంతు ప్రయత్నం చేసానని చెప్పుకోవడం కొసమెరుపు. దీనిపై బిజెపి వర్గాల్లో మిశ్రమ స్పందన కనిపిస్తోంది. ఇప్పటికే రాజమండ్రిలో బిజేపి రెండు వర్గాలుగా విడిపోయి నడుస్తోంది. ఒక వర్గం ఎమ్మెల్సీ సోము వీర్రాజు వెనుక, మరో వర్గం ఎమ్మెల్యే ఆకుల వెంట నడుస్తున్నాయి. ఎమ్మెల్యే ఆకుల రాజీనామాతో తమ పార్టీకి ఎటువంటి నష్టం లేదంటూనే ఇది మేలు చేసే అంశంగా కొందరు పేర్కొనడం విశేషం. ఇదిలా ఉంటే ఇంత వరకు ఎమ్మెల్యే ఆకుల వెంట నడిచిన నిబద్ధత, అంకితభావం కలిగిన బిజేపి నాయకుల పరిస్థితి ఏమిటో అన్న చర్చా మొదలైంది. ప్రస్తుతానికి ఎమ్మెల్యే ఆకుల బిజెపికి రాజీనామా చేయలేదని ప్రకటించినప్పటికీ రాబోయే రోజుల్లో ఆకుల పార్టీ మారడం ఖాయమన్న వాదన వినిపిస్తోంది.

ప్రజలకు అంకితం.. ఎన్టీఆర్ వారధి

టిడిపి వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్పవరం జంక్షన్ నుండి మాధవపట్నం వరకు ఉండే రోడ్డును ఎంతో అత్యాధునికంగా నిర్మిస్తున్నామన్నారు. సర్ప వరం ఆలయం దగ్గర అంతేనా పడి పడి అటుగా వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు. ఎన్నో ప్రభుత్వాలు నిర్మిస్తానని హామీ ఇచ్చిన నెరవేర్చలేక పోయాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం హామీని నెరవేర్చి తీరుతుందన్నారు. రూరల్ నియోజకవర్గంలో అత్యంత సమ స్యాత్మకంగా ఉండే ఏడు ప్రాంతాలలో ఏడు వంతెనలు చిత్రం జరుగు తుందన్నారు నిర్మించడం జరుగుతుందన్నారు. సర్పవరం వంతెన మంగళవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు యనమల రామకృష్ణుడు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నాలుగు నెలల కాలంలోనే సర్పర్ వంతెనను నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంద్ర పాలెం, ప్రతాప్ నగర్, గంగనాపల్లి, బీచ్ రోడ్డు వంతెన, పరకాల, కొంగోడు ప్రాంతాలలో ఏడు వంతెనలు నిర్మించడం జరుగుతుంద న్నారు. ప్రజాసమస్యలను తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మంగళవారం ప్రారంభించనున్న వంతెన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు రావాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ పుల్ల సుధా చందు, ఎంపీటీసీ ఈశ్వరరావు, పుల్లా ప్రభాకర్, ముద్దన సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ రద్దవ్వడంతో.. ఇబ్బందిపడ్డ అర్జీదారులు

తెలియదని తమ గ్రామాలలోని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకొన్నా అక్కడ సమస్యలు ఓ తాము ఇంత దూరం వచ్చామనీ తీరా ఇక్కడకు వచ్చాక అధికారలు లేరు పొమ్మనంటే మీమెక్కడికి పోయేదని తమ బాధను వ్యక్త చేస్తున్నారు. డబ్బులను, సమయాన్ని వెచ్చిందిచి సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడకు వస్తున్నామని ఇలాంటి సందర్భాలలో అలా వచ్చేవారికి అర్జీలను స్వీకరించే విధంగా కలెక్టర్ చొరవ చూపి ప్రత్యామ్నాయాలు చూపేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోతున్నారు. శంఖవరం మండలం పెదమల్లా పురం చెందిన భూముల శాంభవి అంగవైక్యంతో బాధపడుతున్న తన పాపకు న్యాయం కోసం కలెక్టర్‌ను కలుద్దామని తమ బాధలు చెప్పుకుందామని వచ్చా నంటోంది. తన పాప గత 10 ఏళ్ళ నుంచి అంగవైకల్యంతో బాధ పడుతోందని అధికారులు 2016లా సదరన్ సర్టిఫికెట్ కూడా జారీ చేసారని చెబుతోంది. అప్పటి నుంచి తన కూతురు వికలాంగుల ఫించను కోసం అన్ని ప్రభుత్వ ఆఫీసులకు, జన్మభూమి కమిటీకు తమ అర్జీలు సమర్పించుకొన్నామం టోంది. అయిననూ ఇప్పటి వరకూ తన కూతురికి అర్హత ఉన్నా ఫించను రాలేదని దీంతో కలెక్టర్‌కు తమ గోడు విన్నవించుకునేందుకు వస్తే కార్యక్రమం రద్దయిందని అర్జీలను స్వీక రించడంలేదని చెబుతున్నారని బాధను వ్యక్తంచేసింది. తిరిగి మరలా ఇక్కడకు రావా లంటే ఇప్పటికప్పుడు రావడం కుదరదంటూ దిక్కుతోచని స్థితిలో తమ దీనస్థితినిచెప్పుకుని బాధపడుతోంది. అదే గ్రామానికి చెందిన సింకే రాజేశ్వరిది ఇలాంటి బాధే. నాభర్త చనిపోయి ఎనిమిది సంవత్సరాలు అవుతోంది. వితంతు ఫించనుకు అర్హురాలైన తనకు ఇంత వరకూ వితంతు ఫించను రాలేదంటోంది. స్థానిక నాయకులను అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టు కున్నా ఉపయోగం లేకుండా పోయిం దిని వాపోతోంది. ఈరోజు పనిమాను కుని ఉదయం 5 గంటలకు బల యలుదేరి ఇక్క డకు వస్తే అధికారలు అందుబాటు లోకి లేకుండాపోయారని తన ఆవేదనను వ్యక్తంచేసింది. తన కుటుంబానికి వేన్నీళ్ళకు చన్నీళ్ళగా ఉంటుందని భావించి అర్హులైన తాను వితంతు ఫించను పెట్టుకుంటే ఇప్పటి వరకూ ఇవ్వకపోవడంపై ఆవేదనను వ్యక్తం చేసింది.

ప్రజా సమస్యలపై బిజెపి నిరసన

కోస్తా ఎన్‌కౌంటర్, యానాం : ప్రజా ఉత్సవాల సందర్భంగా యానాం వచ్చిన ముఖ్యమంత్రి వి. నారాయణ సామికి నిరసన సెగ తగిలింది. యానాం ప్రజా సమస్యలపై ప్లకార్డులతో, నినాదాలతో బిజెపి నిరసన తెలియచేసింది. సమస్యలపై తక్షణమే ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. గత 6 నెలలుగా బకాయి పడ్డ ఉచిత బియ్యం తక్షణమే ఇవ్వాలని,సర్ చార్జీ పేరుతో అక్రమంగా వసూలు చేస్తున్న కరెంట్ రుసుములు తక్షణమే నిలుపుచేయాలని నాయకులు డిమాండ్ చేసారు. అదనంగా వసూళ్లు చేస్తున్న వాటర్ ఛార్జ్ లను నిలుపుచేయాలి మరియు స్వచ్ఛ మైన నీరు అందించాలని, పేదలకు ఇవ్వవలసిన హెల్త్ కార్డ్స్ తక్షణమే మంజూరు చెయ్యాలని కోరారు. జిప్ మెర్ బ్రాంచ్ పర్మిషన్ లను ప్రజల ముందుంచాలన్నారు. ఇంతవరకు ఖర్చుచేసిన కేంద్ర /రాష్ట్ర నిధుల వినియోగం పై శ్వేత పత్రం విడుదల చెయ్యాలన్నారు. ప్రైమరీ మరియు హై స్కూల్ టీచర్ల పోస్టుల భర్తీ తక్షణమే చెయ్యాలని విన్నవించారు. 5 సంవత్సరాలుగా పనిచేస్తున్న పేరా టీచర్లను వెంటనే పెర్మినెంట్ చెయ్యాలని,రీజెన్సీ ఫ్యాక్టరీ వెంటనే తెరిపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ మరియు దేవాదాయశాఖ భూములను ప్రభుత్వం తక్షణమే ఖాళీ చేయించాలన్నారు. మహిళలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. 12. నిరుద్యోగులకు నైపుణ్యాలలో శిక్షణ ఇప్పించి ఉపాధి భృతి కల్పించాలని కోరారు. 13. డంపింగ్ యార్డు ప్రజా నివాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలి. లాంటి మరికొన్ని సమస్యలపై బిజెపి తరుపున నిరసన తెలియజేయడమైనది.



మొదటిపేజీ తరువాయి

సిద్దాపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతా



జరిగింది అన్నారు. రాబోవు రోజుల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దు తామన్నరు. రాష్ట్ర టీడీపీ నాయకులు భూపతి రాజు తిమ్మరాజు మాట్లాడుతూ వచ్చే విద్యసంవత్సరం నుండి సిద్ధాపురం హై స్కూల్ లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించాల న్నారు. మాజీ సర్పంచి తోట శివాజీ మాట్లాడుతూ గ్రామంలో పూర్తి గా రుణ మాఫీ జరగలేదని, పేద కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదని త్వరలో ఇవ్వాలని కోరా రు. అనంతరం ఎమ్మెల్యే శివరామరాజు పలు అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సిమాంతాలు,10 వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు,చ చంద్రన్న భీమా చెక్కు, పారిసుద్ది పని వారికి ఏక రూపు దుస్తులు, పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు దేశ భక్తి గీతాల పాటలకు చేసిన న ృత్యం సబికులను ఆకట్టుకుంది. కార్య క్రమంలో ఏ ఎం సీ చైర్మన్ మోటుపల్లి రామ వర ప్రసాద్, వైస్ ఎంపీపీ నౌ కట్ల రామారావు, అల్లూరి రంగ రాజు, ఎం అర్ ఓ నాగార్జున రెడ్డి, ఎంపిడిఓ ప్రభాకర్, డ్వాక్రా రాజేశ్వరి, ఏ ఓ నిమ్మల శ్రీనివాస్, కరెంట్ ఏ ఈ శ్రీనివాస్, చిగురు పాటి చిట్టి బాబు, ఎక్సయిజ్ సీ ఐ జయరాం సతీష్ బాబు, ఇతర శాఖల అధికారులు ప్రజాప్రతినిధుల పాల్గొన్నారు.

దశాబ్దాల కల నెరవేరింది

సిరీస్ విజయం దాదాపు ఖాయమైంది. ఇక చివరిదైన నాలుగో టెస్టులో టీమిండియా పట్టుబిగించి ఆసీస్‌ను ఫాలోఆన్‌లోకి నెట్టింది. దీంతో అందరూ సిరీస్‌ను విజయంతో ముగిస్తారని అనుకున్నారంతా. అయితే, ఆ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. కుల్‌దీప్ 5 వికెట్లతో విజ ృంభించడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 300 పరుగులకు ఆలౌట్ అయింది. 322 పరుగుల భారీ ఆధిక్యం సాధించిన భారత్.. ఆసీస్‌ను ఫాలోఆన్‌కు ఆహ్వానించింది. వెలుతురులేమితో నాలుగో రోజు ఆట నిలిచిపోయే సమయానికి ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్ట పోకుండా 6 పరుగులు చేసింది. అనంతరం ఆటకు వర్షం అంత రాయం కలిగించడంతో నాలుగో రోజు ఆట ముగిసింది. వరుణుడు తన ప్రతాపాన్ని కొనసాగించడంతో ఐదో రోజు ఆట ఒక్క బంతి కూడా పడకుండానే తుడిచి పెట్టుకుపోయింది. దీంతో 2-1తో ఆధిక్యంలో ఉన్న భారత్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో మూడు సెంచరీలు నమోదు చేసిన భారత నయావాల్ పుజారా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను గెలుచుకున్నాడు.

భారత్ తొలి ఇన్నింగ్స్ -662/7 డిక్లేర్డ్, ఆసీస్ తొలి ఇన్నింగ్స్ - 300 ఆసీస్ రెండో ఇన్నింగ్స్ - 6/0

చంద్రబాబు, జగన్‌లకు ప్రత్యామ్నాయం మేమే

గెలిపించినట్లు ఇక్కడ ప్రజాశాంతి పార్టీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. దేశంలో లౌకిక వాదం నిలబడడానికి మోడీకి వ్యతిరేకంగా అన్ని పార్టీలతో కల్సి పోరాటం చేస్తున్నామన్నారు. ప్రతి నియో జక వర్గానికి 100కోట్లు చొప్పున 100నియోజకవర్గాలకు ఏటా 10వేల కోట్లు వెచ్చిస్తామని డాక్టర్ పాల్ చెప్పారు. మార్చిలో టికెట్లు ప్రకటిస్తామని, ఎవరైనా సరే, టికెట్ ఆశిస్తే,వారి నియోజక వర్గంలో 100రూపాయల చొప్పున క్రియాశీలక కార్యకర్తలను 10వేల మందిని చేరిస్తే, టికెట్ కన్ఫర్మ్ చేస్తామని ఆయన తెలిపారు. అలాగే ప్రతి నిరుద్యోగి 10రూపాయల సభ్యత్వం కట్టిస్తే,నిరుద్యోగులకు డొనే షన్ వచ్చేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 7గురు రాష్ట్ర కో ఆర్డి నేటర్లను నియమించామని, అందులో హిప్పో కమలాకర్ చురుగ్గా పనిచేస్తున్నారని ఆయన అభినందించారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ విజయ శంకర్



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయాల పేరుతో కోడి పందాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంద్రపాలెం ఎస్ఐ. పి వి జయశంకర్ అన్నారు. ఆదివారం కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో 7వ తేదీ నుండి 24వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే కోడి పందాలు నిర్వహించకూడదని, పేకాట, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి సంఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు. సంక్రాంతి సందర్భంగా ఊరులు వెళ్లేవారు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ రైటర్, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

10న ఎస్‌జిటి అభ్యర్థులకు మోడల్ డిఎస్సీ పరీక్ష

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : యూ టి ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఎస్.జి.టి అభ్యర్థులకు మాదిరి డి ఎస్ సి పరీక్షను నిర్వహిస్తున్నట్టు జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు ఒక ప్రకటన లో తెలిపారు. కోటిపల్లి బస్టాండ్ దగ్గర, మౌనికా టవర్స్ నందు గల పాల్ కోచింగ్ సెంటర్ నందు ఈ పరీక్ష నిర్వహిస్తామని ఆంజనేయులు తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించనవసరం లేదన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రశ్న పత్రాలను తయారు చేయించామని, ఉద్యోగార్థులకు ఎంతో ఉపయుక్తమని, ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఎస్.సరోజినిదేవి 9491684708 కు గానీ, తన నెంబరు 7794954544 కు గానీ సంప్రదించాలని ఆంజనేయులు కోరారు.


వయో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఆర్ఎన్‌విఎన్ మూర్తి నిర్వహణలో దాతల సహకారంతో 120 మంది వయోవృద్ధులకు చలి తీవ్రతను తట్టుకొని రక్షణ కల్పించేందుకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం లక్కవరంలోని బి.సి.కాలనీ వెంకటేశ్వర స్వామి గుడి వీధిలో ఉన్న మూర్తి ఇంటివద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి విచ్చేసిన లక్కవరం జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు తెలుగు పండితులు కె లీలా కుమార్ నిర్వహణ గా స్ఫూర్తి ప్రదాత ఆర్ ఎన్ వి ఎన్ మూర్తి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి నెలలో మొదటి ఆదివారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయాలన్న సంకల్పానికి దాతలు చేయూత నిచ్చిన బట్టి సహకారం అయ్యిందని అన్నారు ముఖ్యఅతిథిగా సామాజికవేత్త కే ఎల్ ఎన్ ధన కుమార్ చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్ల పంపిణీ ప్రారంభించి మూర్తి చూపిన స్ఫూర్తి సమాజానికి ఆదర్శమని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ రామచంద్ర ఏవో. కే రమేష్ నీలపు రామచంద్రరావు రామిరెడ్డి ఆర్.సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు అనంతరం ప్రసంగించిన వారి చేతుల మీదుగా 120 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

పల్లె సేవలో 'ఆదిత్య' విద్యార్థులు

- రక్తదానం చేసిన విద్యార్థులు



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : కష్టాన్ని నమ్ముకుని జీవించే పల్లె ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆదిత్య విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. సోమవారం నాడు జాతీయ సేవా పథకం క్రింద ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థునులు పండూరు స్కూల్లో క్యాంపు నిర్వహించారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె కరుణ క్యాంపు శిబిరాన్ని పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ పల్లె ప్రజలకు సేవ చేయడంతో పాటు విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కొట్టుకునే విధంగా తయారు చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. పల్లె ప్రజల జీవన విధానం తెలుసుకుని వారి పట్ల అభిమానం చూపుతూ వారికి కావలసిన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దే విధంగా వారికి తెలపాలని విద్యార్థులకు వివరించారు. ముఖ్య అతిథి ఆదిత్య డిగ్రీ మరియు పిజి కళాశాల సమన్వయకర్త బి. యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా వ్యక్తిత్వం వికసించి నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి తెలిపారు. డిగ్రీ విద్యార్థునులు పండూరు గ్రామంలో రెండవ సంవత్సరం క్యాంపును నిర్వహించడం జరుగుతుందన్నారు. పండూరు ప్రజలకు ఆదిత్య విద్యార్థులు అంటే అమితమైన ప్రేమను చూపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యఅతిథి మాజీ సర్పంచ్ బావి శెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ స్కూల్లో మొదలగు కేంద్రాలు విద్యార్థులు శుభ్రం చేస్తూ ప్రజలకు పరిశుభ్రత పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తున్నారు. గత సంవత్సరం క్యాంపు నిర్వహించుకుని వెళ్లే సమయంలో ఆప్తులు వెళితే ఎంత బాధ కలుగుతుందో గ్రామస్తులకు విద్యార్థులు వెళ్లడం బాధ కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ పారిశ్రామికవేత్త వలవల వెంకటేశ్వరరావు, జాతీయ సేవా పథకం కార్యనిర్వాహణాధికారులు ఎన్. సింహాద్రి, జి. చిరంజీవి, గుమ్మళ్ళవీర బాబు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు భవన నిర్మాణానికి 3.36 సెంట్ల భూమి మంజూరు

ఎమ్మెల్యే పీతల సుజాత



కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం టౌన్ : స్థానిక కోర్ట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో 3 ఎకరాల 36 సెంట్ల భూమి మంజూరైందని చింతలపూడి శాసన సభ్యులు పీతల సుజాత అన్నారు. జంగారెడ్డి గూడెం లో ని స్థానిక 9 వ వార్డులో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొన డానికి వచ్చిన ఎమ్మెల్యే సుజాత చేతుల మీదుగా బార్ అసోసియేషన్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన స్థల పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇరిగేషన్ కు చెందిన భూముల్లో కోర్ట్ నిర్మాణానికి ఎన్నో అడ్డంకులు వచ్చాయని..తెలుగుదేశం ప్రభుత్వం లో భవన నిర్మాణానికి మార్గం సుగమం అవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ స్థలాల విషయంలో ముఖ్యమంత్రి ని,నారా లోకేష్ బాబు ను,ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమా ను స్థానిక న్యాయవాదుల తో కలిసి వెళ్లినట్లు చెప్పారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల,ఆర్ డి ఓ కార్యాలయం,కోర్ట్ భవనం ఇలా ప్రభుత్వ శాఖలన్నీ ఒకే చోట నిర్మాణం జరుగుతున్నాయన్నారు. పాలిటెక్నిక్ కళాశాలకు 5 ఎకరాలు స్థలం మంజూరు చేశామని,భవన నిర్మాణానికి 8 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని చెప్పారు. అలాగే బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ తమకు స్థలం మంజూరు విషయంలో ఎంతో సహకారం అందించిన ఎమ్మెల్యే సుజాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. కోర్టు భవన్ శంకుస్థాపనకు తప్పనిసరిగా హాజరు కావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్పర్సన్ బంగారు శివలక్ష్మి, పౌరసరఫరాల శాఖ ఉప తహసీల్దార్ సత్యనారాయణ, నగర పంచాయతీ కమీషనర్ కె.జె మాధ్యూస్,కౌన్సిలర్ బొబ్బర రాజ్ పాల్ కుమార్, టీడీపీ నాయకులు చెరుకూరి శ్రీధర్, పరిమి సత్తిపండు,కొండ్రెడ్డి కిషోర్,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గర్శికూటి చిరంజీవి రాంబాబు,సభ్యులు మట్టా శ్రీనివాస్,అచ్యుత శ్రీనివాసపురావు, మాండ్రు వరప్రసాద్, కొల్లూరి సతీష్, మానికల సూరి బాబు, సింహాద్రి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

శబరిగిరికి తరలిన అయ్యప్ప భక్తులు





కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : మండలంలోని ఇంద్రపాలెం గ్రామం చైతన్య నగర్‌కు చెందిన వైకాపా రూరల్ మండల సేవాదళ్ అధ్యక్షుడు గీసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాదాపు 18 మంది అయ్యప్ప మాలధారులు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప మాల ధరించి 41 రోజుల (మండల కాలం) దీక్షను పూర్తి చేశారు. ఆదివారం ఉదయాన్నే స్వామియే శరణమయ్యప్ప అంటూ కాకినాడ పెద్ద మార్కెట్ ఆవరణలో ఉన్న అయ్యప్ప స్వామి సన్నిధిలో గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టించుకుని అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామవీధుల్లో అయ్యప్ప శరణ ఘోషతో మారుమోగాయి.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కోస్తా ఎన్‌కౌంటర్, కపిలేశ్వరపురం : ప్రజాసమస్యలు సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ప్రభుత్వం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. జన్మభూమి మా వూరు కార్యక్రమంలో భాగంగా సోమవారం తాతపూడి కపిలేశ్వరపురం గ్రామాల్లో పంచాయతీల వద్ద నిర్వహించిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే వేగుళ్ల పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు .పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఆయన దృఢ సంకల్పంతో పని చేస్తున్నారు. గడచిన నాలుగున్నరేళ్ల లో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ఆయన ప్రజలకు వివరించారు. పెద్దతాతపూడి లో బిసి ఏరియాలో రూ 26 లక్షలు, ఎస్సీ ఏరియాలో రూ 26 లక్షలు వెచ్చించి నిర్మించిన రక్షిత నీటి పథకాలను ఎమ్మెల్యే జోగేశ్వర రావు ప్రారంభోత్సవం చేశారు .గోపాల రావు పేటలో నాబార్డ్ నిధులు రూ 41 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు .ఇరు గ్రామాల్లో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు .కార్యక్రమంలో ఎంపీపీ కాదా వెంకట రాంబాబు ,జెడ్పిటిసి సభ్యురాలు జుత్తు గా సూర్య వతి, ఎం పి టి సి సభ్యులు కొప్పి శెట్టి శ్రీనివాసు, గేదెల నాగలక్ష్మి ,మండల ప్రత్యేక అధికారి కె.వి.వి.సత్యనారాయణ ,ఎంపీడీవో అబ్రహం లింకన్, తాసిల్దార్ సాయి సత్యనారాయణ ,జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు ,రెవిన్యూ సిబ్బంది, కార్యదర్శులు సుధారాణి ,వేణుగోపాల్ తో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి స్వామి వినిశ్చలానంద



కోస్తాఎన్‌కౌంటర్, గండేపల్లి : సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గల శ్రీ శారద రామకృష్ణ సేవాసమితి సభ్యులు పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహిచారు. గత 12 సంవత్సరాలుగా సమితి గౌరవ అధ్యక్షులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మగారి సౌజన్యంతో "విశ్వనాధవిద్యాప్రకాషిణి" పేరిట ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమితి సభ్యులు తోటకూర సాయిరామకృష్ణ తెలిపారు. గౌరవఅధ్యక్షులు వింజమూరిసుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి అత్యుతమ ఫలితాలు సాధించాలని తద్వారా గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలనిచదువుతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని నమ్మి" విశ్వనాధవిద్యాప్రకాషిణి" కార్యక్రమం గత 12 సంవత్సరాలు గా నిర్వహిస్తున్నామని, వేసవి శిక్షణా తరగతుల నిర్వహణ, పదవతరగతి లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి నగదు ప్రోత్సకాలతో సత్కరించుట, శ్రీశారద బాలానందం ద్వారా విద్యార్థులకు శిక్షణాతరగతుల నిర్వహణ తదితర కార్యక్రమాలద్వారా విద్యకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని అయన తెలిపారు. రాజమండ్రి శ్రీరామకృష్ణ మఠం అధ్యక్షులు వినిశ్చలానంద మహారాజ్ మాట్లాడుతూ ఎంతో ఉన్నత ఆశయంతో వ్యయ ప్రయాసలకోర్చి గ్రామంలో గల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే సదుద్దేశంతో సమితి చేయు ఈ అక్షర యజ్ఞంతో మంచి పలితాలు సాధించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని అన్నారు. కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని సూచించారు.అనంతరం స్టడీ మెటీరియల్స్ అందించి గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల లో ఉత్తీర్ణులైన మొదటి5గురికి ఒక్కొక్కరికిరూ.1000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఇంద్రగంటి సత్య నారాయణ శర్మ, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, కంటిపూడి గోపాలకృష్ణ, సమితి అధ్యక్షుడు గంగాధర్, సెక్రటరీ వింజమూరి విశ్వనాథ్, నువ్వుల వెంకట్రాజు, నువ్వుల బాబ్జి,సూర్యచంద్రరావు,కమ్మిల వెంకటేశ్వరరావు, ఇంద్రగంటి గోపాలశర్మ, మల్లిపూడి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

'నిన్ను నమ్మంబాబు' రిక్షా ర్యాలీ



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం యువజన విభాగం అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో 'నిన్ను నమ్మంబాబు' రిక్షార్యాలీ పార్టీ కార్యాలయం నుండి దానవాయిపేట, ప్రకాష్‌నగర్, గాంధీపురం, ఎ.వి.రోడ్, రామాలయంసెంటర్ వరకు పార్టీ శ్రేణులతో రిక్షార్యాలీ నిర్వహించారు. సిటీ కో-ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు, పార్లమెంట్ జిల్లా కో-ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్, జిల్లా అధ్యక్షులు కవురు శ్రీనివాస్, నగర అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, రూరల్ కో-ఆర్డినేటర్ ఆకుల వీర్రాజు, మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, పార్టీ శ్రేణులు రిక్షాలు తొక్కుతూ చంద్రబాబు నాయుడు మళ్ళీ వస్తే మన భావితరాల వారు రిక్షాలు తొక్కుకోవాల్సిందేనన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని అంధకార రాష్ట్రంగా మార్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఎన్నిలముందు వచ్చి ఆల్‌ఫ్రీ అంటూ ప్రజలను మోసగించడం, అధికారంలోకి వచ్చాక చివరి ఆరునెలల్లో కానీ సంక్షేమ పథకాలు బాబుకి గుర్తుకురావని దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని అని టిడిపి నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని, నిరుద్యోగభృతి ఇస్తామని చివరి సంవత్సరంలో అదే రూ.2000 ఇస్తామని చెప్పి, రూ.1000 ఇస్తున్నారని, చంద్రబాబు లాంటి మోసకారి దేశంలో ఎక్కడా ఉండరన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మజ్జి నూకరత్నం, ఈతకోట బాపన సుధారాణి, పిల్లి నిర్మల, బొంత శ్రీహరి, నాయకులు కానుబోయిన సాగర్, ఎం.డీ.ఆరీఫ్, సయ్యద్ రబ్బాని, సయ్యద్ హోసన్, హసీనా, గుడాల ఆదిలక్ష్మి, ప్రసాద్, జానిబాషా, షేక్ షబ్నమ్ అప్సర్, వాకచర్ల కృష్ణ, కుక్క తాతబ్బాయి, సుందర్‌సింగ్, నీలం గణపతి, సాలా సావిత్రి, సోమి శ్రీను, పెదిరెడ్ల శ్రీనివాస్, దారక రామకృష్ణారెడ్డి, మజ్జి గాంధీ, పాలూరి శ్రీను, కట్టా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు సేవా భావం కూడా కలిగి ఉండాలి

-రాజమహేంద్రి మహిళా కళాశాల కరస్పాండెంట్ టి.కె. విశ్వేశ్వరరెడ్డి

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎన్ఎస్ఎస్ అంటే క్రమశిక్షణ అని విద్యార్థులంతా విద్యతో పాటు సేవా భావాన్ని కూడా కలిగి ఉండాలని రాజమహేంద్రి మహిళా కళాశాల కరస్పాండెంట్ టికె విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక 48వ వార్డులో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుమతితో శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఎన్ఎస్ఎస్ పిఓ టి సుధాకర్, జి లక్ష్మి ప్రవీణలు స్వాగతం పలకారు. కళాశాల ప్రిన్సిపాల్ టి సత్యసౌందర్య మాట్లాడుతూ ఓర్పుతో అందరిలో మార్పు కోసం పని చేయాలన్నారు. నేటి యువతే రేపటి భవతని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ గరగ పార్వతి మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల ద్వారా విద్యార్థులంతా సేవా ధృక్పదంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సంప్రదాయకంగా సంక్రాంతి వేడుకలు



కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : పట్టణంలోని సంప్రదాయకంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఏలేశ్వరం వాసవి క్లబ్ ప్లాటినమ్ కపుల్స్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక కన్యకాపారమేశ్వరి సత్రంలో అధ్యక్షులు తిల్లుకుల మధులక్ష్మి అధ్యక్షతన సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమనికి సుమారు 50 మంది మహిళలు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గులు వేసి గొబ్బిళ్ళు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలకు బోగిపళ్ళ, మహిళకు గొబ్బిళ్ళ అందచేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్లాటినమ్ కపుల్స్, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవాలకు పందిరి రాట



కోస్తాఎన్‌కౌంటర్, బిక్కవోలు : కుతుకులూరు శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా పందిరి రాట కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పిహెచ్‌సి చైర్మన్ అచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ సూర్య బ్రహ్మానందరెడ్డి, తిరుమలరెడ్డి, హిందూ ధర్మ పరిరక్షణ సమితి మెంబర్ శ్రీనివాసరెడ్డి, రాంబాబు, వెంకటరెడ్డి, చక్రవర్తి, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఏసు



కోస్తా ఎన్‌కౌంటర్, జగ్గంపేట : జనవరి 8,9వ తేదీలలో జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘం సమాఖ్య ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఏసు పిలుపునిచ్చారు. దేశంలో ప్రవేటీకరణ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లకు వ్యతిరేకంగా, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు పిలుపునిచ్చారన్నారు. ఈ ప్రభుత్వం పాసిస్టు పాలన కొనసాగిస్తూ ఆర్థిక సంస్కరణలపేరుతో కార్మిక వర్గంపై దాడులు తీవ్రతరం చేసిందన్నారు. బ్యాంకులు విలీనం చేస్తూ ప్రైవేటీకరణ వేగవంతం చేస్తోందన్నారు. 1926 ట్రేడ్ యూనియన్ యాక్ట్‌లోని 28 నిబంధనను తొలగించి మోదీ ప్రభుత్వం కార్మిక సంఘాలపై దాడులు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు విడుదల చేసిన సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్మిక సంఘాలకు నష్టం కలిగించే కార్మిక చట్టాలను సవరించాలని, కనీస వేతనం రూ.18వేలుగా నిర్ణయించడంతో పాటు తమ న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వి చిట్టిబాబు, ప్రగతిశీల యువజనసంఘం జిల్లా అధ్యక్షుడు జి బాలరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు ఎంరాజు, కె శ్రీనివాసరెడ్డి, కె శ్రీనివాసరావు, సంఘ సభ్యులు డి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మద్ది ఆంజనేయున్ని దర్శించుకున్న జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీనివాస నాయుడు



కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం రూరల్ : స్వయంభూ: శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్థం సోమవారం ఉదయం జంగారెడ్డిగూడెం జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.శ్రీనివాస నాయుడు ఆయన, భార్య రాజరాజేశ్వరి, తల్లి వరలక్ష్మి శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి సన్నిధానమునకు విచ్చేశారు వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ పెన్మెత్స విశ్వనాథ రాజు స్వాగతం పలికి, శ్రీ స్వామి వారి దర్శనం, పూజ గావించి, ఆలయ ముఖ మండపంలో వేద ఆశీర్వచన గావించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రములతో సత్కరించి, శ్రీ స్వామి వారి ప్రసాదములను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మోడ్రన్ గ్రామంగా 'వాకలపూడి'



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : సముద్ర తీరప్రాంతం వెంబడి ఉన్న వాకలపూడి గ్రామాన్ని పారిశ్రామిక వాడగా తయారుచేసి రూరల్ నియోజకవర్గంలో మోడరన్ గ్రామంగా తీర్చిదిద్ది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పన చేస్తామని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్య నారాయణ మూర్తి పేర్కొన్నారు. సోమవారం వాకలపూడి గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా స్థానిక మహిళలు వేసిన ముగ్గులను తిలకించారు. జన్మభూమి కార్యక్రమంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన న ృత్యాలు, పాటలు, మొదలగు కార్యక్రమాలు అందరిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని ప్రభుత్వ ధ్యేయంగా పాలన చేస్తుందన్నారు.అదేవిధంగా గ్రామమంతా సదుపాయాలతో సంపూర్ణ అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామన్నారు. వాకలపూడి గ్రామంలో సుమారు 40 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. వాకలపూడి కి సమస్యాత్మకంగా ఉన్న అండర్ డ్రైన్లు జరుగుతుందన్నారు. ఈ నిర్మాణానికి ప్రత్యేకంగా నాలుగు కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు. అభివ ృద్ధిలో ఏ మాత్రం రాజీ పడకుండా తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు వెళ్తన్నారు. పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలందరూ గమనించి పట్టం కట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8 వా తరగతి చదువుతున్న విద్యార్థినిలకు సైకిల్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంపర మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్రీ వెంకట్ రాజు, జెడ్ పి టి సి కాకరపల్లి సత్యవతి చలపతి, డిప్యూటీ కలెక్టర్ జ్యోతి, ఎంపీడీవో సుభాషిని, టిడిపి మండల అధ్యక్షులు సీతయ్య దొర, మాత లక్ష్మణ్, ఇసుక పట్ల లక్ష్మి కుమారి, రామక ృష్ణ, చొక్కా జగన్, ఆనంద్, కార్యదర్శి బి బి, తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి దగ్ధమైన లారీ



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : కాకినాడ పోర్టు నుండి అచ్చంపేట వెళుతున్న బొగ్గుల లారీ అదుపుతప్పి కరెంటు స్తంభం ఢీకొట్టడంతో లారీ దగ్ధం అయిందని అగ్నిమాపక ఎస్ ఓ రాజా పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నాడు కాకినాడ పోర్టు నుండి అచ్చంపేట వెళుతున్న బొగ్గుల లోడు లారీ తమ్మవరం పంచాయతీ పరిధిలో పాముకుంట జంక్షన్ వద్ద వచ్చేసరికి బైక్ అడ్డుపడడంతో తప్పించబోయిన లారీ డ్రైవర్ ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని డీ కొట్టినట్లు తెలియవచ్చింది. దీంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయగా సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని మంటలను అదుపు చేయడం జరిగిందని తెలిపారు. సుమారు రూ 4 లక్షలు నష్టం వాటిల్లడం జరుగుతుందన్నారు. అడ్డువచ్చిన బైకు లారీ దగ్ధమైనట్లు ఎఫ్ ఎస్ ఓ తెలిపారు. ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ కు ఏమీ జరగలేదు కానీ బైక్ మీద వెళుతున్న వ్యక్తికి చిన్న చిన్న గాయాలవడంతో ఆస్పత్రికి తరలించారు. దీనిపై సర్పవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మోది సర్కారు గద్దె దిగాలి

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ : హోదా ఉద్యమకారులపై లాఠీ ఝుళిపించిన మోది సర్కారు గద్దెదిగాలని రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన వారాంతపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్ర విభజన ద్వారా జరిగిన నష్టానికి ప్రతిఫలంగా రాయితీలతో కూడిన ప్రత్యేక హోదాతో పాటు అన్ని చట్టబద్దమైన విభజన హామీలను అమలుపరుస్తామని ఆనాడు మోదితో పాటుగా మొత్తం బిజెపి పార్టీ అప్పటి వీరి మిత్రపక్షాలు ఎపి ప్రజలను నమ్మించి గద్దెనెక్కారన్నారు. అధికారం పొందిన తర్వాత మోది నేతృత్వంలోని బిజెపి, వారి మిత్రపక్షాలు ఘోరాతిఘోరంగా ఆంధ్రప్రదేశ్‌ను వంచించి మోసగించారని ఆయన విమర్శించారు. చేసిన పాపానికి పశ్చాత్తాప పడకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజల పక్షాన ప్రత్యేక హోదా విభజన హామీల సాధనకై దేశరాజధాని ఢిల్లీలో ఆందోళనకు చేపట్టిన ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి రథసారథులైన చలసాని శ్రీనివాస్, సిపిఐ నేత కె.రామకృష్ణ, సిపిఎం నేత పి.మధు, మరో వామపక్ష నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఇతర ఆందోళనకారులపై అధికార మదంతో మోది సర్కారు లాఠీచార్జి జరిపించి వారిని గాయపరచటం అప్రజాస్వామికమని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆందోళనలో పాల్గొన్న వారిపై విచక్షణారహితంగా లాఠీచార్జి జరిపి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధిస్తే అక్కడే వున్న తెలుగుదేశం పార్టీ ఎంపిలు, ఇతర ఆంధ్రా ఎంపిలు కనీసం ఆందోళనకారులకు సంఘీభావం తెలపడం కానీ, వారికి మద్దతుగా నిలవకపోవటం కాని చేయలేదన్నారు. రాజకీయ స్వప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చుకున్న ఈ ఎంపిలు ప్రత్యేకహోదా కోసం ప్లకార్డులు ప్రదర్శన, నిరసన డ్రామాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు నమ్మరని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా, విభజన హామీలపై మోది అండ్ కో హైటెక్ మోసాలకు ఒడిగడుతుంటే ఆంధ్రా ఎంపిలు ముడుపులకు, వ్యక్తిగత బలహీనతలకు దాసోహమైపోయి ఆంధ్రా అభివృద్ధిని బహుళజాతి వ్యాపార విచ్ఛిన్నకారులకు దోచిపెడుతున్నారని ఆయన సూటిగా ఆరోపణ చేశారు. సమావేశానికి ఆర్‌పిసి అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆర్‌పిసి నాయకులు డి.వి.రమణమూర్తి, పెండ్యాల కామరాజు, దుద్దే త్రినాథ్, పొట్నూరి అప్పలస్వామి, లంక దుర్గాప్రసాద్, సిమ్మా దుర్గారావు, మోర్తా ప్రభాకర్, దొంగ బాలాజీ, ఆర్.కె.చెట్టి, ఎమ్‌డి.ఇక్బాల్ హుస్సేన్, మర్రి రాము, వడగాబత్తుల కృష్ణంరాజు, వడగాబత్తుల శ్రీనివాసరావు, వియ్యపు ర రాజారావు, మాసా అప్పాయమ్మ, పసుపులేటి చెల్లాయమ్మ, డోలపూడి విద్యాసాగర్, దుద్దే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ధ్యేయం



కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం రూరల్ : ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామాల్లో మిగిలిన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి మాఊరు కార్యక్రమమని నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారని కో ఆప్షన్ సభ్యులు ఎం పి టి సి ఇస్మాయేలు అన్నారు. తాడువాయి పంచాయితీ కార్యాలయం ఆవరణలో సోమవారం 6వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం ఎంపిడివొ శ్రీదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కొడవటి మాణిక్యమ్మ మాట్లాడుతూ..టిడిపి హయాంలోనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని 11 వ తారీకు వరకు జరిగే జన్మభూమి మా వూరు కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకోవాల్సింది గా కార్యకర్తలకు నాయకులకు తెలియపరిచారు మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.మండలంలో 90 శాతం సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని,మిగిలిన 10 శాతం ఈ ఆరొవ విడత జన్మభూమి ద్వారా పూర్తిచేస్తామన్నారు.అర్హులైన ప్రతీ వారికి ఫించన్లు,రేషన్ కార్డ్స్ ఇచ్చామన్నారు.ఇళ్ళ స్థలాలు ఈనెలలో అర్హులైన ప్రతీ ఒక్కరికి స్థలాలు ఇస్తామన్నారు.గ్రామ ప్రజల నుంచి రేషన్ కార్డ్స్,ఫించన్లు,ఇళ్ళ స్థలాలు,ఇళ్ళు ఈనెల ఆఖరికల్లా అమలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మండల అధికారులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు



కోస్తాఎన్‌కౌంటర్, అనపర్తి ప్రతినిధి : నియోజకవర్గ కేంద్రం అనపర్తి మహాలక్ష్మి పేటకు చెందిన శ్రీ శివ సాయి దుర్గ రజక సంఘం అధ్యక్షులు సమంగా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు 100 మంది వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ అనపర్తి పట్టణ శాఖ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలక ృష్ణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో అనపర్తి వైకాపా కో-ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ కండువాలు కప్పి వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ద్వారా మిగిలిన వారికి ఆదర్శంగా నిలిచారని, ఆయన వారసునిగా జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రాజీనామా చేసి వెళ్ళిపోతాను అని ప్రకటించడం ద్వారా రాష్ట్ర ప్రజలపై తనకు గల నిబద్ధతను చాటి ప్రత్యర్థుల గుండెల్లో గుబులురేపారన్నారు.రాజన్న రాజ్య స్థాపన దిశగా ప్రజలు జగనన్నకు అండగా నిలిచేందుకు ఉరకలెత్తుతున్న ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వై ఎస్ ఆర్ సిపి ముందుకు సాగుతుంది అన్న విశ్వాసంతోనే ప్రజలు తమకు మద్దతు పలుకుతున్నారని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వపు శాసనసభ్యులు తేతలి రామారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పార్టీ శ్రేణులు డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి విజయానికి సైనికులులా పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నల్లమిల్లి వెంకట్ రెడ్డి (నేషనల్)సత్తి ఆదిలక్ష్మి నల్లమిల్లి మురళీ కృష్ణా రెడ్డి(ఎన్ సి ఆర్) నల్లమిల్లి వీర రాఘవ రెడ్డి సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) జిల్లా కార్యదర్శి చిర్ల వీర రాఘవ రెడ్డి మండల పార్టీ కన్వీనర్ మల్లిడి ఆదినారాయణ రెడ్డి వాసంశెట్టి వెంకట్రావు కోనాల సత్యనారాయణ రెడ్డి పాదూరి డేవిడ్ రాజు అంసూరి బుజ్జి, లంకలపల్లి త్రిమూర్తులు వారా కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎపి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అర్చక పురోహిత విభాగ

ప్రధాన కార్యదర్శిగా అయ్యప్ప



కోస్తా ఎన్ కౌంటర్, జగ్గంపేట : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అర్చక పురోహిత విభాగ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట కు చెందిన మామిళ్ళపల్లి అయ్యప్ప ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది వరుసగా రెండోసారి ఎన్నికైన అయ్యప్పకు జిల్లా అధ్యక్షులు కలగా ప్రభాకరం, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు సోమసుందర్, ప్రముఖ నఖ చిత్రకారుడు పరస రవి, వాడ్రేవు సాయి ప్రసాద్, భీమశంకర్, వై రామ్ కుమార్, తోలేటి శిరీష, పన్నాల సంతోషి, పాలంక సాయి బాబు, ప్రశాంత్, తదితరులు అభినందనలు తెలియజేశారు.

సంప్రదాయాలు పాటించటంలో

భారత స్త్రీలది ప్రథమ స్థానం

బిజేపి మహిళా అధ్యక్షురాలు నాగమణి



కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : వేల సంవతసరాలనుండి వస్తున్న సాంప్రదాయ లను కాపాడటం భారతీయ స్త్రీల బాధ్యత అని ఆకివీడు మండల బిజేపి మహిళా అధ్యక్షురాలు ముదుండి నాగమణి అన్నారు. సోమవారం ఉదయం ఆకివీడు బిజేపి కార్యా లయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ సంప్రదాయాలు,ఆచారాలు, పాటించడంలో భారతీయ స్త్రీల కు ప్రపంచ వ్యాపితంగా మంచి పేరు వుందని, దాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అయ్యప్ప ఆలయంలో నికి మహిళల ప్రవేశం వందల ఏళ్లుగా నిషేదమని, అందుకు విరుద్ధంగా బిందు, కనక దుర్గ ఆలయ ప్రవేశం చెయ్యటం జరిగింది అని, సంప్రదాయాలను కాపాడాలని కోరారు. అదే విధంగా ఇటీవల ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు కాకినాడ పర్యా టనలో తమ పార్టీ కార్పొరేటర్ లక్ష్మి ప్రసన్న పై మహిళా నేత అని చూడకుండా' ఫినిష్'చేస్తా అనటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు? స్త్రీని గౌరవించని ముఖ్య మంత్రి అవసరమా అన్నారు. ప్రధాని రాష్ట్ర నికి 10 జాతీయ స్థాయి విద్య సంస్థలు, హైవే రోడ్లు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం తెలంగాణా లోని 7 మండలాలు ఆర్డినెన్సు ద్వారా కలిపి, నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు. నిన్నటి వరకు ఇటువంటి ప్రధాని లేరన్న బాబు , ఇప్పుడు ఏన్నో మటలనటం వెనుక, కారణం ఏమిటని ప్రశ్నించారు?. కార్యా క్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు నేరేళ్ళ పేద బాబు, ఎళ్ల రఘు, ప్రభ, సత్య వతి, రామక ృష్ణ, బాల, కోమటి రాంబాబు, మజ్జి శ్రీను, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగి టపా పుల్లేశ్వరావుకి ఘన సన్మానం





కోస్తా ఎన్ కౌంటర్, మండపేట : పట్టణంలో కాపు కళ్యాణ మండపంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టపా పుల్లేశ్వరావు ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా ఆయనకు సన్మాన మహెూత్సవం మును ఆదివారం ఉదయం మండపంలో తోటి ఉద్యోగుల మరియు బంధుమిత్రులు స్నేహితులు మధ్య టపా ను ఘనంగా సన్మానించారు పోస్టల్ డిపార్ట్మెంట్ ఎస్ఐజి సబ్- పోస్ట్ మాస్టర్ గా కొత్తపేట నియోజకవర్గ0లోని ఆలమురు గ్రామంలో విధి నిర్వహణ చేసి ఆయన గత ఏడాది డిసెంబరు నెలలో 31 వ తేదీన పదవీ విరమణ చేశారు రావులపాలెం మండలంలోని ఈతకోట గ్రామంలో కీర్తిశేషులు స్వర్గీయ టపా వెంకట్రావు రత్నమాణిక్యం దంపతుల మొదటి సంతానంగా ఈతకోట గ్రామంలో జన్మించిన ఆయన తపాలా ఉద్యోగంలో ఉద్యోగం పొంది పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగ పరంలో అనపర్తి ద్వారపూడి మండపేట రామచంద్రపురం కపిలేశ్వరపురం ఆలమురు గ్రామాల్లో ఆ పోస్టల్ శాఖ తరుపున 35 సవంత్సరాలు పాటుగా అనేక సేవలను అందించారు అటు ఉద్యోగం ధర్మాన్ని పాటించి ఇటు తమ తపాలా ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించి కార్మిక సంఘాల నాయకులు గా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరంతరం అలుపెరుగని పోరాటం చేసి 20 సవంత్సరాలు పాటు బ్రాంచ్ సెక్రటరీగా దాదాపు తోటి ఉద్యోగుల సేవలు అందించారు ప్రస్తుతం ఇప్పటిదాకా కార్యదర్శిగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహించి ఆ శాఖలో నీతి నిజాయితీ లతో అటు అధికారులు ఇటు ప్రజలు యొక్క మన్ననలు పొందిన టపా పుల్లేశ్వరావును ఆయన సతీమణిని సతీసమేతంగా ఆ శాఖ తోటి ఉద్యోగుల సిబ్బంది బంధువులు స్నేహితులు టపా వారి కుటుంబ సభ్యులు ఒక ఉమ్మడి కుటుంబంలా మండపేట పట్టణంలో స్థానిక కాపు కళ్యాణ మండపంలో గజ పూలమాలలు వేసి సాల్వాలుతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన చేసిన సేవలకుగాను ఆయన రూపంతో ప్రత్యేకంగా చేయించిన చిత్రపటాన్ని ఆత్మీయులు అందరు కలిసి టపా దంపతులకు అందించారు ఆత్మీయ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు మిత్రులు అందరు మాట్లాడుతూ మాకు అందరికి వెన్నంటి ఉంది మార్గదర్శి గా నిలిచిన పుల్లేశ్వరావు ఉద్యోగుల సమస్యలును పరిష్కరనే సాధన అను నిత్యం క ృషి చేసి జిల్లా నాయకునిగా తపాలా కార్మిక ప్రాంతీయనేతగా రాష్ట్ర ప్రతినిధిగా ఎన్నో ఏళ్ళు ఎందరితోనో మరెందరితోనో పరిచయం కంపాసినెట్ అపాయింట్ మెంట్ అనగానే గుర్తొచ్చేది మన నాయకుడు టపా పుల్లేశ్వరావు ప్రతి ఒక్కరికి కుటుంబంలో ఇటు ముప్పై ఐదు సంవత్సరాలుగా ఉద్యోగులతోను అటు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు అన్నదమ్ములతోనుఅందరికి తండ్రిగా అన్నగా మేనమామగా ఆప్తమిత్రులుగా అండగా వెన్నంటి ఉంటు సహాయ సహకారాలు అందిచిన మంచి గుణం కలిగిన మహెూన్నత వ్యక్తి ఆయనని పలువురు కొనియాడారు అనంతరం పోస్టల్ శాఖ అధికారులు తదితరులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలు పలు ప్రాంతాలనుండి వచ్చిన వారు టపా పుల్లేశ్వరావు ను వారి శ్రీమతి టపా పద్మావతి ని ఘనంగా సత్కరించి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలుతో ఆయు ఆర్యోగాలుతో వర్దిలాలి అనిఆశ్వీరధించారు యూనియన్ నాయకుడిగా తపాలా ఉద్యోగిగా అనేక మంది కి సేవలందించిన ఆయనను హిందు ముస్లిం క్రిస్టియన్ సోదరులు ఆయన్ని అభినందించి ప్లవర్ బొకేలతోసత్కారం చేశారు ఈ సందర్భంగా పదవీ విరమణ చేసినపుల్లేశ్వరావు మాట్లాడుతూ నా వెన్నంటి ఉన్న నా తోటి ఉద్యోగులకు ప్రజలకు స్నేహితులుకు బంధువులు కు ఈ ఆత్మీయ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతతెలియజేశారు ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు బంధువులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాపులను పుణ్యంతో కడగడమే దైవ సంకల్పం



కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఆలయాల్లో తపస్సు ఆచరించి దైవ శక్తిని పొందిన మన పెద్దలు అవతారం చాలించారని.. తత్ఫలితంగా వారు దేవుళ్ళగా అవతరించి పూజించబడుతున్నరని శ్రీ శ్రీ శ్రీ రామదూత స్వామి భక్తులకు ఉద్బోధించారు. అమలాపురం బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏం గురుదత్త సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రత మహా యాగం అవధూత స్వామి హాజరై భక్తులకు హితోపదేశం చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మానవమాత్రులకు కంటికి కనిపించని భగవత్ శక్తుల కోసం అన్నపానీయాలు మాని కఠోర తపస్సు ఆచరించేవారన్నారు. షిర్డీ సాయి, పుట్టపర్తి సాయి, గురుదత్తత్రేయ, చిన్న బాల యోగి, పెద్ద బాలయోగి, గొలగమూడి వెంకయ్య వారందరూ కూడా మనలాగే జన్మించారని ఘన విజయాలు సాధించి లక్షలాది మందికి సాయపడుతున్నారన్నారు. తపస్సులు కారణంగా దేవుళ్ళుగా మారిన వెంకటేశ్వర స్వామి, షిరిడి సాయిలు భక్తులు చేత నిర్విరామంగా పూజలందుకొంటున్నారన్నారు. వారిని మానవులు తిట్టినా.. పొగిడినా రక్షించడమే తప్ప శిక్షించరన్నారు. అందుకే మానవునిగా పుట్టి మానవునిగా మారాలి అన్నారు. మనం సేవ చేయడమే తప్ప సేవ చేయించుకోవడం మంచిది కాదన్నారు. ప్రజలలో ఉన్న పాపాలను పుణ్యంతో కడిగి మానవులను పునీతులుగా మార్చడమే దైవ సంకల్పం అన్నారు. మాధవునిగా సేవ చేయడమే మహాభాగ్యమని అన్నారు. భార్యాభర్తలు వేరువేరుగా కాదని ఒకటేనని వారిరువురు ఏక శరీరంగా అవ్వాలన్నారు. శరీరం అంటే రక్తమాంసములు కాదని ఆడవాళ్ళకు మగవారికి వేరువేరుగా రక్తం ఉండదన్న చెరకు గడ వంకరగా ఉన్న దాని రసం మాత్రం తీపి గానే ఉంటుంది అన్నారు. వీటికి సంబంధించిన ఇంత అందంగా ఉంటుంది దీని తీసుకొని ఆ గ్రంథానికి ధూపం వేసి నమస్కరించి ప్రతి నిత్యం చదివితే మంచిదని స్వామి చెప్పారు. ఈనెల 21న విజయవాడలోని ఇబ్రహీం పట్టణంలో నిర్వహించబోయే యాగంలో భక్తులు అందరూ పాల్గొని పునీతులు కావాలని భక్తులకు సూచించారు. అమలాపురం నుండి 21న ఉదయం నాలుగు గంటల నుంచి ఉచిత బస్సు సౌకర్యం ఇళ్ల సత్యనారాయణ ఏర్పాటు చేస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20